నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక
రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 332 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 16, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా
# సిక్తా పట్నాయక్



నారాయణపేట,జూన్15(నమస్తే ఉదయం): నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్గా సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు. నారాయణపేట జిల్లా ఏర్పాటు తర్వాత వరుసగా రోనాల్డ్ రోస్, వెంకట్ రావు, దాసరి హరిచందన, కోయ శ్రీ హర్షలు పని చేశారు. సిక్త పట్నాయక్ 2014 ఐఏఎస్ బ్యాచ్ కాగ హనుమకొండ కలెక్టర్ గా పనిచేశారు. నారాయణపేట జిల్లా రెండవ మహిళ అధికారిగా సిక్తా పట్నాయక్ బాద్యతలు చేపట్టనున్నారు.

## నిబంధనలు, నాణ్యత
# ప్రమాణాలు పాటించాల్సిందే

**నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు**
**రాష్ట్ర వ్యాప్తంగా బృందాలు నిరంతరం ఆహార తనిఖీ**
**మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా ఆహార పదార్థాల టెస్టులు**
**తయారుదారులు లైసెన్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
**ఫుడ్ సేఫ్టీలో తెలంగాణ ఆదర్శంగా నిలవాలి**
**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**ఫుడ్ సేఫ్టీపై ఉన్నత స్థాయి సమీక్ష**



హైదరాబాద్,జూన్15(నమస్తే ఉదయం): ఫుడ్ సేఫ్టీపై ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా సుమారు 180 నుంచి 200 ఫుడ్ శాంపిల్స్ లను టెస్టులు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ - 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అన్ వీల్స్ (ఫుడ్ లాబ్స్), ఆకస్మిక తనిఖీలు, అవగాహన సదస్సులను నిరంతరం నిర్వహించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరు పై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.కాగా.. మనం తీసుకునే ఆహారం నాణ్యత లోపం ఉంటే అనారోగ్య సమస్యలు మన దరికి చేరుతాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా భోజనప్రియులు బయటి హోటల్, రెస్టారెంట్లలో భుజించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నటువంటి పరిస్థితి.

అయితే భోజనం ప్రియుల ఆదరణకు నోచుకుంటున్న పలు హోటల్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ శభాష్ అనిపించుకుంటూ ఉండగా, మరికొన్ని హోటల్, రెస్టారెంట్ల యాజమాన్యాలు మాత్రం ఫ్రిజ్ లలో ఆహార పదార్థాలను నిల్వ ఉంచుతూ భోజన ప్రియులకు అందిస్తున్న తీరును అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు.



కూతురు ఐఏఎస్ ఉమా హారతికు సెల్యూట్ చేస్తున్న తండ్రి వెంకటేశ్వర్లు

# బిడ్డకు తండ్రి...సెల్యూట్

రాజేంద్రనగర్,జూన్15(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రానికి చెందిన నూకల ఉమాహారతి సివిల్స్-2022లో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే.

గతంలో నారాయణపేట జిల్లా ఎస్పీగా పని చేసి, ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు కూతురు ఉమాహారతి ట్రైనీ ఐఏఎస్ తెలంగాణ పోలీస్ అకాడమీకి వచ్చారు. అక్కడ తన కుమార్తెను చూసి ఎస్పీ ర్యాంకు అధికారి వెంకటేశ్వర్లు ఆమెకు సెల్యూట్ చేశారు. తర్వాత కుమార్తెకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.దీంతో తండ్రి కూతురికి సెల్యూట్ చేసే దృశ్యం అందరిని కదిలించింది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే ఆమె విజయం..ఆ కన్నతండ్రికి గర్వకారణమైందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# సిక్కింలో భారీ వర్షం..


**వరదల్లో చిక్కుకుపోయిన 1200 మంది టూరిస్టులు**

సిక్కిం,జూన్15(నమస్తే ఉదయం): సిక్కింలో భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ప్రకృతి అందాలను చూసేందుకు వెళ్లిన పర్యాటకులు వరదల్లో చిక్కుకుపోయారు. నార్త్ సిక్కింలో 22 సెంటీమీటర్ల వర్షం కురిసింది. తీస్తాలో వరదలు సంభవించడంతో.. 1200 మంది స్వదేశీ, విదేశీ పర్యాటకులు లాచుంగ్ ప్రాంతంలో చిక్కుకుపోయారు. వర్షాలు తగ్గుముఖం పట్టి.. వాతావరణం అనుకూలించాక పర్యాటకులను తరలించే ఏర్పాట్లు చేస్తామని స్థానిక అధికారులు తెలిపారు. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడటంతో.. ఇళ్లలోకి భారీగా వరదనీరు చేరి నీటమునిగాయి. ఇక భారీ వర్షాలు, వరదలు కొట్టుకుపోయిన, డ్యామేజ్ అయిన రోడ్ల మరమ్మతులకు కనీసం 5-6 రోజుల సమయం పడుతుందన్నారు. ఇప్పటి వరకూ సిక్కింలో వర్షాల కారణంగా ఆరుగురు మరణించారని, వారిలో ముగ్గురి మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని పేర్కొన్నారు.



## వందేభారత్‌లో ఇక బెర్తులు
# త్వరలోనే అందుబాటులోకి తెస్తాం

**కేంద్రమంత్రి వైష్ణవీ అశ్విన్ వెల్లడి**



న్యూఢిల్లీ,జూన్15(నమస్తే ఉదయం): ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కేందప్రభుత్వం వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే వందే భారత్ ఏసీ చైర్‌కార్ రైళ్లు అందుబాటులోకి రాగా.. తాజాగా వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురానుంది. మిగతా.. 2లో




## కాంగ్రెస్ పార్టీ అంటేనే
# మహిళలకు పెద్దపీట వేస్తుంది

**తెలంగాణలో మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పం**
**సెర్ఫ్ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన సీతక్క**

హైదరాబాద్,జూన్15(నమస్తే ఉదయం): తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేయాల నేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ భివృద్ధి సంస్థకు సంబంధించిన ఎస్ హెచ్ జీ బ్యాంకు లింకేజీ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసింది. శనివారం జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఒక మహిళ ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ఆంక్షలు విధిస్తారని.. మారుతున్న జీవన ప్రాణాలకు అనుకునంగా మనం కూడా మారాలని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలను ఇస్తున్నామని తెలిపారు. రూ.10 వేల నుంచి రూ. లక్షలల్లో లోన్స్ తీసుకునే స్థాయికి మహిళలు చేరుకోవాలన్నారు. పొదుపు అనేది భద్రత, బాధ్యత అని చెప్పారు. సాధారణంగా పేదవాళ్లను బ్యాంకర్స్ నమ్మరని.. అలాంటి పేదవాళ్లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారు. ఫారెస్ట్ ఏరియాలో లాంటి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, మిగతా.. 2లో



సీఎం కార్యాలయంలో కలెక్టర్ క్రాంతిపై ఫిర్యాదు చేస్తున్న గద్వాల జిల్లా వాసులు

## కలెక్టర్ వల్లూరు క్రాంతి అవినీతి అక్రమాలపై
# చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా కలెక్టర్‌గా పని చేసిన వల్లూరు క్రాంతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఫిర్యాదు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(నమస్తే ఉదయం): జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించి వల్లూరు క్రాంతి గత ప్రభుత్వ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పనిచేస్తూ అవినీతి అక్రమాలకు అడ్డగా కలెక్టర్ అధికారాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందనీ రైతు భూముల రికార్డులకు సంబంధించి జిల్లాలోని వివిధ మండలాల్లో పేద రైతుల భూములు రికార్డులను సరైన పద్ధతిలో ఉన్నా వాటికి , లేని వాటిని రికార్డు సరి చేయడానికి కలెక్టర్ క్రాంతి తన తండ్రి డాక్టర్ వెంకట రంగారెడ్డి కర్నూలో గ్యాస్ట్రో హాస్పిటల్ నడుపుతుంటారు వారి ద్వారా ఆర్థిక లావాదేవీలు చేస్తూ రికార్డులు అక్రమంగా రికార్డులు ఎక్కించి పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందనీ ఆర్థికంగా లేని రైతులు డబ్బులు ఇవ్వలేని వారి సమస్యలు రికార్డులు సరి చేయకుండా ఇప్పటిదాకా పెండింగ్లో పెట్టడం జరిగింది. కాబట్టి ఆమె చేసినటువంటి ఈ యొక్క అవినీతిని సరైన పద్ధతిలో విచారణ చేసి బాధ్యత రైతులకు న్యాయం చేయవలసిందిగా గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**వారు చేసిన అవినీతికి సంబంధించిన వివరాలు ఈ క్రింది వరుసలో ఉన్నాయి**

1) రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో సర్వేనెంబర్ 156/. 39 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నటువంటి ఈ భూమిని తొలగించడానికి ఫిబ్రవరి 2023లో ఆర్థిక లావాదేవీలు వారి తండ్రి ద్వారా తీసుకోవడం జరిగింది
2) అలంపూర్ మండల్ కోనేరు విలేజ్ నందు సర్వేనెంబర్ 10లో వివాదంలో ఉన్న 10 ఎకరా పట్టా భూమినీ నిషేధిత జాబితాలో పెట్టడం జరిగింది
3) గట్టు మండలం ఇందువాసి గ్రామంలో సర్వేనెంబర్ 45, 46లో భూదాన్ బోర్డుకి సంబంధించిన 16 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించడం జరిగింది
4) గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించి కుచినెర్ల గ్రామంలో రికార్డు లేనటువంటి భూములను రికార్డ్ లో ఉన్నట్టుగా అప్పటి ఆర్డిఓ రాములు , వల్లూరు క్రాంతి కలిసి రికార్డులు ఉన్నట్టు చూయించి దాదాపు 400 ఎకరాలకు అక్రమంగా రైతుల పేరుతో డబ్బును దోచుకోవడం జరిగింది
5) అల్లంపూర్ క్రాస్ రోడ్ పుల్లూరు విలేజ్ నందు సర్వేనెంబర్ 268 వివాదంలో ఉన్నటువంటి భూమిని మొదట రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి కాకుండా రెండో రిజిస్ట్రేషన్ చేయించుకున్నటువంటి వ్యక్తికి డిజిటల్ సిగ్నేచర్ చేసి వారికి అక్రమంగా రికార్డును ఎక్కించడం జరిగింది. మిగతా.. 2లో



## కేంద్రంలో ఉన్నది
# కిచిడీ ప్రభుత్వం

**అది ఎప్పుడైనా కూలిపోవచ్చు : మరోమారు అక్కసు వెళ్లగక్కిన ఖర్గే**

న్యూఢిల్లీ,జూన్15(నమస్తే ఉదయం): నరేంద్ర మోదీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం పొరపాటున మిగతా.. 2లో

## ప్రతీకార రాజకీయాలకు
# మేమెప్పుడూ దూరమే

**అలాంటి అలవాటు కేవలం బిజెపికి మాత్రమే ఉంది**
**ఎడ్యూరప్పపై ఫోక్సో కేసులో సిఎం సిద్దరామయ్య స్పష్టీకరణ**



బెంగళూరు,జూన్15(నమస్తే ఉదయం): తాను కాని, తన ప్రభుత్వం కాని ప్రతీకార రాజకీయాలకు పాల్పడ లేదని, భవిష్యత్తులో కూడా పాల్పడ బోమని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య స్పష్టం చేశారు. అటు వంటి రాజకీయాలు చేసేది బిజెపి మాత్రమేనని ఆయన ఆరోపించారు. పోక్సో కేసులో మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్పపై అరెస్టు వారెంట్ జారీకావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందంటూ బిజెపి, జెడియు చేస్తున్న ఆరోపణలను శుక్రవారం మిగతా.. 2లో

జనరల్ న్యూస్ GENERAL NEWS
ఆదివారం ● 16, జూన్ 2024
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక





# ఘనంగా కోట్ల మౌనిక చంద్రకాంత్‌ల వివాహ దినోత్సవ వేడుకలు

## మౌనిక, చంద్రకాంత్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు, స్నేహితులు



**రాజేంద్రనగర్, జూన్ 15(నమస్తే ఉదయం):** ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక ఎడిటర్ కోట్ల చంద్రకాంత్, మౌనిక దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మౌనిక చంద్రకాంత్ దంపతులకు తల్లిదండ్రులు అత్తమామలు స్నేహితులు శ్రేయోభిలాషులు వారిచేత కేక్ కట్ చేయించి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మౌనిక చంద్రకాంత్ దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.



నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌తో అసంపూర్తి పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## నియోజకవర్గ నీటి, విద్యుత్ సమస్యలపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**హైదరాబాద్, జూన్15(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషరాఫ్ అలీ ఫరూఖీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌లతో సమావేశమై దేవరకద్ర నియోజక వర్గంలోని పలు విద్యుత్ సమస్యలపై, నూతన సబ్ స్టేషన్ లు ఏర్పాటు పై చర్చించారు., అనంతరం నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌ని కలిసి నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్తగా చేపట్ట బోయే పనులపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చర్చించారు.



టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్‌తో సమావేశమై విద్యుత్ సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# భారత మాల రైతాంగానికి నష్టపరిహాన్ని పెంచి ఇవ్వాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(నమస్తే ఉదయం):** భారత మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రెండవ అవార్డు ప్రకారం అర్బిట్రేషన్ నష్టపరిహారం పెంచి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం వివిధ మండలాల నుంచి వచ్చిన బాధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో భారత్ మాల రోడ్డు నిర్మాణం కోసం ఆరు మండలాల పరిధిలో 19 గ్రామాల నుండి మొదటి విడతలో 774.514 ఎకరాలు రెండవ విడతలో 32.530 ఎకరాల భూమిని సేకరించరని అన్నారు. రైతు జీవనాధారమైన భూమిని సేకరించేటప్పుడు అధికారులు బాధ్యతాయుతంగా, చట్టప్రకారం వ్యవహరించలేదని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అనుగుణంగా భూసేకరణ జరగలేదని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమి, భూమిని ఇచ్చేంత వరకు ప్రత్యామ్నాయ ఉపాధి, అనేక ప్రయోజనాలు భూసేకరణ చట్టంలో పొందుపరిచారని అన్నారు. జిల్లాలో భూసేకరణ సందర్భంగా అధికారులు రైతులను భయభ్రాంతులకు గురి చేసి భూసేకరణ చేయడం అన్యాయం అన్నారు. మొదటి విడతలో సేకరించిన భూమికి మెట్ట పొలానికి ఎకరాకు 4,82,000 రూపాయలు, తరి పొలానికి ఏకరానికి 7,16000 రూపాయలు ఇచ్చారని రెండవ విడతలో సేకరించిన భూమికి మెట్ట పొలానికి రూ.11.80లక్షలు తరిపోలానికి రూ.19 లక్షలు రూపాయలు ఇచ్చారని అన్నారు. కేవలం 9 నెలల కాలంలోనే నష్టపరిహారం లో ఒకే రైతుకు మెట్ట పొలానికి రూ6.98 లక్షల తేడాతో పరిహారం ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నష్టపరిహారం ఇచ్చే విధానంలో కూడా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎకరానికి రూ.14 లక్షలు మొదటి విడతలో ఇస్తే ఖమ్మం జిల్లాలో రూ.30 లక్షలు ఇచ్చారని, భారత్ మాల రహదారి నిర్మాణం భారత దేశంలో జరుగుతుందని వేరే వేరే దేశాలలో జరగడంలేదని అలాంటప్పుడు రైతులందరికీ ఒకే విధమైన పరిహారం ఇవ్వకుండా ఎందుకు వ్యత్యాసాలు చూపుతున్నారని ప్రశ్నించారు. భూములు కోల్పోయిన రైతులందరికీ రెండవ విడత పరిహారం మాదిరిగా పెంచి ఇవ్వాలని దానిపై అదనంగా 50% పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల బావులకు, బోర్లకు, పైప్ లైన్ లకు మరియు చెట్లకు కూడా చాలామంది రైతులకు పరిహారం ఇవ్వలేదని వాటికి కూడా పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణంలో బ్రిడ్జిలు నిర్మాణం చేసే క్రమంలో ఎత్తు పెంచకుండా తక్కువ ఎత్తులో బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టడం వల్ల రైతుల రాకపోకలకు వారి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి ల హైట్ ను పెంచి రైతుల రవాణాకు వీలుగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణం జరుగుతున్న పరిసర ప్రాంతాల్లో పంటలు తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నాయని ఆ పంటలకు కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి బాధిత రైతులకు నష్టపరిహారాన్ని పెంచేంతవరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీకే ఈదన్నా, మల్లేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ, రైతులు లక్ష్మీకాంత రెడ్డి, రాజిరెడ్డి, కిష్టన్న పెదనారాయణ పరశు రాముడు తిమ్మప్ప అనంతరెడ్డి జమ్మన్న ఏం రాజు నగేష్ చిన్న పరమేష్ పెద్ద నరసింహులు తాయప్ప వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.





## దయార్గూడ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి...

**బండి రమేష్‌కు వినతిపత్రం అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్**

**సానుకూలంగా స్పందించిన బండి రమేష్...**

**కూకట్‌పల్లి, జూన్ 15 (నమస్తే ఉదయం):** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌కి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ శనివారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పాఠశాల ఆవరణలో కనీస సౌకర్యాలు అయిన మరుగుదొడ్లు, కరెంటు, త్రాగు నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన రమేష్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి స్కూల్లో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేరకు మౌలిక సదుపాయాలు కల్పన కోసం త్వరలోనే కలెక్టర్ తో సమావేశం అవుతానని, అవసరమైన నిధులను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందేభారత్‌లో ఇక బెర్తులు త్వరలోనే అందుబాటులోకి తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గత కొంతకాలంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లకు సంబంధించి ఓ ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయనుందన్నారు. మరోవైపు వెయిటింగ్ లిస్ట్ సిస్టమ్‌కు పరిష్కారం కోసం రైల్వే శాఖ ప్రయత్నిస్తోందని అన్నారు. రైళ్ల సంఖ్య, బెర్తుల సంఖ్య పెంచడం ద్వారా వెయిటింగ్ లిస్ట్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు.

మరో 60 రోజుల్లోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే ఈ రైళ్ల కోసం రెండు ప్రత్యేక ట్రాక్‌లను సిద్ధం చేశామన్నారు. ఈ రెండు ట్రాక్‌లపై ట్రయల్స్ పూర్తైన తర్వాత ప్రయాణికులకు వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులో రానున్నట్లు తెలిపారు. ప్రయోగ దశలో నాలుగు స్లీపర్ క్లాస్ కోచ్‌లతో రైలును సిద్ధం చేసినట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో సుమారు 400 వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు పెద్దపీట వేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్ జిల్లాల్లోని మహిళలు ఎక్కువ వెనుకబడి ఉంటారన్నారు. స్థానిక ప్రాంతాల్లో ఉండే.. అవసరాలకు అనుగుణంగా వ్యాపారం చేయాలని చెప్పారు మంత్రి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో సోలార్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఎలాన్ చేస్తుందని సీతక్క తెలిపారు. 50 నుంచి 70 రూపాయలకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ ధరలు పెంచి రూ.50 కోట్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు.

పేదరిక నిర్మూలన కోసం.. పేదలకు ఏం చేస్తే మేలు జరుగుతదో బ్యాంకర్స్ ఆలోచించాలని ఆమె సూచించారు. మహిళలను ముందుకు తీసుకురావాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. బ్యాంకర్స్, ప్రభుత్వం ఇద్దరు సాయం చేస్తేనే పేదరిక నిర్మూలన జరిగుతుందని మంత్రి సీతక్క అన్నారు.

# కేంద్రంలో ఉన్నది కిచిడీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిందని, అది త్వరలోనే కుప్పకూలు తుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోమారు అన్నారు. శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు మోదీ మైనారిటీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, అది ఏ సమయంలోనైనా కూలిపోవచ్చని అన్నారు. 'కేంద్రంలో బలహీనమైన, కిచడీ ప్రభుత్వం ఉంది. పేకముక్కల్లా ఎప్పుడైనా కుప్పకూలొచ్చు. అయితే ఎప్పుడు అనేదే ప్రశ్న. ఏం జరుగుతుందో చూద్దాం అని ఖర్గే పేర్కొన్నారు.

బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూలిపోవచ్చని మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి కాదు. ఎన్నికల ఫలితాల అనంతరం కూడా సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని 'ఇండియా' కూటమి తీసుకుంటుందని చెప్పారు. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసర మైన మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్, ఏక్‌నాథ్ షిండే వంటి భాగస్వాములతో కలిసి మెజారిటీ మార్క్ (272)ను దాటింది. నరేంద్ర మోదీ రాజకీయ కెరీర్‌లో బీజేపీ సొంతగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుచుకోకపోవడం ఇదే ప్రథమం. కాగా, 2019లో 52 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో 99 సీట్లు గెలుచుకుని తమ బలాన్ని పెంచుకుంది. కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' బ్లాక్ 234 సీట్లు గెలుచుకుని లోక్‌సభలో బలమైన విపక్షంగా నిలిచింది.

# ప్రతీకార రాజకీయాలకు మేమెప్పుడూ దూరమే

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఖండించారు. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుటుంబాన్ని టార్గెట్ చేసిన తర్వాత ఇప్పుడు ఎడియూరప్ప కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసిందంటూ కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. శుక్రవారం నాడిక్కడ సిద్దరామయ్య విలేకరులతో మాట్లాడుతూ తమపై వారు(బిజెపి) కేసులు నమోదు చేసినపుడు అది టార్గెట్ చేయడం కాదా అని ప్రశ్నించారు. తనపైన, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌పైన, తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపైన కేసులు నమోదు చేయడాన్ని ఏమంటారని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ఏమని అంటారని ముఖ్యమంత్రి బిజెపిని నిలదీశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైలుకు పంపించారు. దాన్ని విద్వేష రాజకీయాలు అంటారా? లేక ప్రేమ రాజకీయాలు అంటారా? కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడేది వాళ్లు. మేమెప్పుడూ అలాంటి రాజకీయాలు చేయము. నేనైతే ఇప్పటి వరకు అలాంటివి చేయలేదు. నేను నిన్న, మొన్న రాజకీయాల్లోకి రాలేదు. అది(కక్షసాధింపు రాజకీయాలు) బిజెపి పని అని సిద్దరామయ్య ధ్వజమెత్తారు. కేంద్ర క్యాబినెట్‌లోకి దక్షిణాది రాష్ట్రాల నుంచి 8 మందిని చేర్చుకోవడం దక్షణాదిలో బిజెపిని విస్తరించే పథకంలో భాగమని భావిస్తున్నారా అన్న ప్రశ్నకు వారేం చేసినా దక్షిణ భారతదేశం బిజెపిని నమ్మదని, ఆర్ఎస్ఎస్ రాజకీయ ముసుగులో బిజెపికావడమే ఇందుకు కారణమని ఆయన చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో ఉత్తర భారతంలో కూడా బిజెపికి ఎదురుదెబ్బ తగిలిందని ఆయన చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్రలో ఆ పార్టీ అపజయాలను చవిచూసిందని సిద్దరామయ్య అన్నారు. బిజెపి అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పారని ఒక ఆర్ఎస్ఎస్ నాయకుడు అన్నారని ఆయన చెప్పారు. కక్షసాధింపు రాజకీయాలు బిజెపికి అలవాటైన విద్యేనని ఆయన విమర్శించారు. ఇడి, సిబిఐ, ఐటి పేరిట బెదిరింపులకు పాల్పడడం బిజెపి మొదటి నుంచి చేస్తోందని, ఇప్పుడు కూడా అదే పని చేస్తోందని, అందుకే ప్రజలు ఆ పార్టీకి ఈసారి మెజారిటీ ఇవ్వలేదని ముఖ్యమంత్రి చెప్పారు. నీట్ పరీక్ష వివాదాన్ని గురించి ప్రశ్నించగా కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. దానిపై దర్యాప్తు జరగాలని, మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. పరీక్షలను ఎన్‌టిఎ సక్రమంగా నిర్వహించలేదని, గ్రేస్ మార్కులు ఇవ్వడం మంచి సంప్రదాయం కాదని, గ్రేస్ మార్కులతో విద్యార్థులను పాస్ చేయడం మంచి పద్ధతి కాదని ఆయన చెప్పారు.

# కలెక్టర్ వల్లూరు క్రాంతి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

6) ఇటిక్యాల మండలం శాసనూరు విలేజ్ సర్వేనెంబర్ 5 /6 /నందు 0/20 గుంటల వర్క్ బోర్డ్ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి ప్రైవేటు వ్యక్తులకు అక్రమంగా రికార్డు ఎక్కించడం జరిగింది.
7) అల్లంపూర్ ఎక్స్ రోడ్ ఉండవెల్లి మండలం పుల్లూరు విలేజ్ సర్వేనెంబర్ 256 నందు 6 ఎకరాల సీలింగ్ అసైన్డ్ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి ప్రైవేట్ వ్యక్తులకు పట్టా చేయడం జరిగింది.
8) అల్లంపూర్ ఎక్స్ రోడ్డు నందు భూదాన్ బోర్డుకి సంబంధించిన మరియు వాక్కు బోర్డుకి సంబంధించిన భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి ప్రైవేటు వ్యక్తులకు పట్టాలు చేసి లక్షల కోట్ల రూపాయల ఆర్థిక లాభం పొందింది
9) ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అక్రమంగా ఇంటి నిర్మాణం కోసం పరిమిషన్లు తీసుకొని 53 కమర్షియల్ సెటర్లు కట్టినటువంటి వ్యక్తులకు కోర్టు నుండి డిష్ మెటల్ ఆర్డర్ వచ్చి కూడా వాటిని రెసిడెన్షియల్ గా మార్చుకోవడానికి అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి గారి ప్రోత్బలంతో మున్సిపాలిటీ చట్టానికి వ్యతిరేకంగా వాటిని రెసిడెన్షియల్ గా మార్చడానికి ఆర్థిక లావ్యాదేవిలు జరిగినట్టు తెలిసింది.
10) ఐజ మండలం బింగు దొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 62 నందు రోడ్డుకు పోయినటువంటి భూమిని కూడా రికార్డుల్లో లో కట్ చేయకుండా మిగులు భూమిని రికార్డు చేసి పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది

ఈ పై జరిగిన లావాదేవీలకు వారి తండ్రిగారైన డాక్టర్ వెంకట్రామిరెడ్డి కర్నూలు గారి ద్వారా ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు ఆరోపణలు చాలా వస్తున్నందున వీరిపై గతంలో చేసినటువంటి అవినీతిని సరైన పద్ధతిలో విచారణ చేసి నిజ నిర్ధారణ చేయవలసిందిగా తెలియజేసుకుంటున్నాం

CS కు ఫిర్యాదు చేసిన వారిలో...
1) తనగల సీతారామిరెడ్డి ఆర్డీఎస్ మాజీ చైర్మన్
2) మాస్టర్ షేక్ సావళి ఆచారి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐజ మున్సిపల్ కౌన్సిలర్
3) గంజిపేట శంకర్ మాజీ వైస్ చైర్మన్ ప్రజెంట్ గద్వాల్ మున్సిపల్ కౌన్సిలర్
4) బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ బాయ్
5) గట్టు మండల పార్టీ అధ్యక్షుడు



# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆవుల రవీందర్ రెడ్డి...

**కూకట్‌పల్లి, జూన్ 15 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను శనివారం జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి రెండు నెలల్లో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కిషోర్, నాయకులు నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మానేపల్లి రాము, స్థానికులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలి..

### మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతి పత్రం అందించిన పండాల సతీష్ గౌడ్....


**కూకట్‌పల్లి, జూన్ 15 (నమస్తే ఉదయం):**
ఫతేనగర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై నిధులు వెంటనే మంజూరు చేయా లని మేయర్ గద్వాల విజయలక్ష్మి కి కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ వినతిపత్రం అందిం చారు. హిందూ స్మశాన వాటికలో మిగిలి ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు, అదేవిధంగా ఇందిరాగాంధీపురం కి వెళ్లేదారిలో సగంలో నిలిచిపోయిన రోడ్డు, శోభన కాలనీ రోడ్ నెంబర్ 4 మరియు పైప్లైన్ రోడ్ ఆర్ ఆర్ బేఖరీ వద్ద రోడ్డు, భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీ లో రోడ్ల నిధుల నిమిత్తం మేయర్ కి మేయర్ కి వినతిపత్రం అదించారు. మేయర్ సానుకూలంగా స్పందిస్తూ దశలవారీగా అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తామని తెలిపారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు...

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్...

**కూకట్‌పల్లి, జూన్ 15 (నమస్తే ఉదయం):**
అల్లాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద పండితులు వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలమాలలతో అత్యంత సుందరంగా అలంకరించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యా విలసిల్లాలని స్వామివారిని రమేష్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విట్టల్ రెడ్డి, పుష్పారెడ్డి, నరసింహ యాదవ్, సుంకన్న, భరతమా తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ బి.విజేయేంద్ర



**మహబూబ్ నగర్,జూన్15(నమస్తే ఉదయం):**
హైదరాబాద్ ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీగా పనిచేస్తున్న బి.విజయేంద్ర ను మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గత సంవత్సరం ఫిబ్ర వరి 1 నుండి ఇక్కడ పని చేస్తున్న జిల్లా కలెక్టర్ రవి నాయక్‌ను ఎక్కడ పోస్టింగ్ ఇవ్వకుండా సీఎస్ శాంత కుమారికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.





అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకుని రోలర్‌తో ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ అధికారులు

# ఎవరూ అనుమతి లేకుండా మద్యం తీసుకురావద్దు

### రూ.1.83 కోట్ల విలువైన 10 వేల లీటర్ల మద్యం నేలపాలు..

### 10,222 లీటర్ల మద్యం సీసాలను రోడ్డుపై పోసి రోడ్డు రోలర్‌తో తిప్పి ధ్వంసం..!

### డిప్యూటీ కమిషనర్ దశరథ్

**రాజేంద్రనగర్,జూన్15(నమస్తే ఉదయం):**
రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పరిధి శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను శనివారం ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు.వివరాల్లోకి వెళితే ఉప్పర్ పల్లి లోని శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ ఆవరణలో గోవా,హర్యానా,ఢిల్లీతో సహ ఇతర రాష్ట్రాల నుంచి ఎక్సైజ్ పన్నులు చెల్లించకుండా తెలంగాణకు బస్సులు, విమానాలు, వాహనాల్లో తీసుకువచ్చిన సమయంలో పట్టుబడిన మద్యం బాటిల్స్‌ను చాలాకాలంగా పోలీస్‌స్టేషన్లలో నిల్వ చేస్తూ వచ్చారు. ఈ మద్యం బాటిల్స్‌ను ఉన్నతాధికారుల అనుమతితో డిప్యూటీ కమిషనర్ దశరథ్ సమక్షంలో శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలో ధ్వంసం చేశారు.దాదాపు 686 కేసుల్లో 10,222 లీటర్ల మద్యం సీసాలను రోడ్డుపై పోసి రోడ్డు రోలర్‌తో తిప్పారు.దాంతో మద్యం అంతా ఏరులై నేలపై పారింది.ధ్వంసం చేసిన మద్యం విలువ సుమారు రూ.1.83 కోట్లుకుపైగా ఉంటుందని డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపారు.వివిధ పర్యాటక ప్రాంతాల్లో మద్యం తక్కువ ధరకే వస్తుందని భావించి..కొందరు కొను గోలు చేసి ఎక్కువ ధరకు తెలంగాణలో అమ్మకాలు జరప వచ్చని కొందరు.. మరికొందరు సొంత అవసరాల కోసం తీసుకువస్తున్నారన్నారు.అయితే ఓ రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మద్యం తీసుకువచ్చేందుకు అనుమతి ఉండాల న్నారు. మద్యం రవాణాకు పర్మిట్లు ఉండాల్సి ఉంటుందన్నారు. ఎవరూ అనుమతి లేకుండా మద్యం తీసుకురావొద్దని.. రవాణా చేస్తే ఎక్సైజ్ చట్టం మేరకు నేరంగా పరిగణించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా షేక్ నజీర్ జన్మదిన వేడుకలు..

### సన్మానాలు,కేక్ కటింగులు..

**రాజేంద్రనగర్,జూన్15(నమస్తే ఉదయం):**
బుద్వేల్ బస్తీలోని శ్రీ కుసుమహరినాథ బాబా మందిరం ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ జన్మదిన వేడుకలను శనివారం రాత్రి బుద్వేల్ బస్తీలోని శ్రీ కుసుమహరినాథ బాబా మందిరం ఆవరణలో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో షేక్ నజీర్ కేక్‌ను కట్ చేశారు.

హాజరైన బాబా మందిరం, స్నేహితులు, అభిమాన నేతను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభిమానులు పెద్దపెద్ద కేక్‌లు, గజమాలలతో అభినందనలు చెప్పారు.

షేక్ నజీర్ పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపిన అందరికీ కతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఎంతో ప్రేమ, అభి మానంతో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, అభిమా నులు అందరికీ పేరు పేరునా కతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. తనను ఆశీర్వదించిన పెద్దలందరికీ నమస్కారాలు తెలుపుతున్నట్లు చెప్పారు.మీరు చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు. అనంతరం బాబా మందిరం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

షేక్ నజీర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, వ్యాపారవేత్తలు ఔరాది రమేష్,పట్లోల శ్రీధర్ రెడ్డి, స్నేహితులు, సీనియర్ పాత్రికేయులు అప్ప రెడ్డి గూడెం భీమయ్య,మేక్కొండ ప్రేమ్ రాజ్, బుదుగెల బాబురావు, సూర్ రెడ్డి సాయి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షేక్ నజీర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతున్న పాత్రికేయులు,



నజీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు





బుద్వేల్ బొడ్రాయి ప్రతిష్టాపన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పెద్దలు, బొడ్రాయి కమిటీ ప్రతినిధులు

# బొడ్రాయి పండుగ వేడుకలు

**రాజేంద్రనగర్, జూన్15(నమస్తే ఉదయం):** బుద్వేల్‌లో బొడ్రాయిని పూనం ప్రతిష్టించి శనివారం నాటికి ఏడు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా బొడ్రాయి కమిటీ ప్రతినిధులు, స్థానిక పెద్దలు వేడుకలను నిర్వహించారు. బొడ్రాయి దగ్గర సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకలలో బుద్వేల్ బస్తీ పెద్దలతో పాటు బొడ్రాయి కమిటీ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుద్వేల్ ప్రజలందరూ చల్లంగా ఉండాలని భగవంతునన్ని ప్రార్థించామని తెలిపారు.

# ఆర్టీసీ డ్రైవర్ జె.కృష్ణయ్యకు నివాళులు అర్పించిన నాయకులు

**కొత్తకోట, జూన్ 15(నమస్తే ఉదయం):**
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 14వ వార్డుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ జె.కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి భౌతిక




కృష్ణయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

దేహానికి స్థానిక నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.
కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె పాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శిలు పాపయ్య కృష్ణారెడ్డి, ఎన్ జే బోయెజ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాసులు, కో ఆప్షన్ నెంబర్ జెయం మిషేక్, సుభాష్,చీర్ల యాదయ్య సాగర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జెకె రాజు, పట్టణ ఉపాధ్యక్షులు అంజన్న యాదవ్ లు కృష్ణయ్యకు నివాళులు అర్పించారు .

# గోవుల అక్రమ రవాణా నివారణ కోసం ప్రత్యేక చెక్‌పోస్ట్‌లు

### వెటర్నరీ అధికారి డాక్టర్ ఉమాకాంత్

**శంషాబాద్, జూన్ 15( నమస్తే ఉదయం):**
అక్రమంగా గోవులను తరలించడాన్ని అడ్డుకోవడం కోసం ప్రత్యేకంగా చెక్పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు శంషాబాద్ మండలం పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఉమాకాంత్ తెలిపారు . ఈనెల 17వ తేదీన బక్రీద్ ఉన్నందున గోవుల వధపై నిషేధం విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినందున హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై ప్రత్యేక పోస్టులు ఏర్పాటు




గోవుల వాహనాల తనిఖీ కోసం ప్రత్యేక చెక్‌పోస్ట్

చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ టోల్గేట్లను కలిపే చోట ప్రత్యేకంగా టికెట్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పశువుల అక్రమ రవాణా తో పాటు గోవుల తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు 24 గంటల పాటు పకడ్బందీ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. న్యాయస్థానం ఉత్తర్వులను అందరూ గౌరవించాలని ఎవరు కూడా గోవధకు పాల్పడవద్దని సూచించారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే చటపరమైన చర్యలు తీసుకుంటామని ఉమాకాంత్ హెచ్చరించారు.

# 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ

**హైదరాబాద్,జూన్15(నమస్తే ఉదయం):** వైద్య ఆరోగ్య శాఖలో వివిధ పోస్టుల భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే వీటితో పాటుగా193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది ప్రభుత్వం. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టిసారించింది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు.

# చదువు పేదరికాన్ని రూపుమాపి సమాజంలో గౌరవాన్ని పెంచుతుంది

### విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతులమీదుగా మల్దకల్ మండల టాపర్లకు నగదు పారితోషకాన్ని అందజేసి,విద్యార్థులకు ఘనంగా సన్మానం

### చదువు పేదరికాన్ని రూపుమాపి - సమాజంలో గౌరవాన్ని పెంచుతుంది

### విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండ - తల్లిదండ్రుల ఆశయాలను,వారి కళలను నెరవేర్చాలి:శేషంపల్లి నర్సింహులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15 (నమస్తే ఉదయం):**
చదువు పేదరికాన్ని రూపుమాపి - సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని మండల నాయకులు శేషంపల్లి నరసింహులు అన్నారు. శనివారం జిల్లాలోని మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సభాధ్యక్షత ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ వహించగా మల్దకల్ మండల 10వ తరగతిలో అత్యున్నత మార్కులు 10/10 సాధించిన విద్యార్థులు మండల టాపర్లకు విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతులమీదుగా మొదటి బహుమతి విజయ్ కృష్ణకు పదివేల నగదు,రెండవ బహుమతి పాల్వాయి భానుప్రియ 9.0 ఎనిమిదివేలు, అమరవాయి భారతి 9.0 ఎనిమిదివేలు,మూడవ బహుమతి మల్దకల్ కేజీబివి పాఠశాల జి.మౌనిక 8.8 గ్రేడ్ 5000 వేలు,నాల్గవ బహుమతి బూడిది వాణిశ్రీ 8.7 గ్రేడ్ల కు కాను నగదు పారితోషకాన్ని అందజేసి శాలువాతో పాటుగా పూల మాలలతో విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు మాట్లాడుతూ....విద్యలేనివాడు వింత పశువు అన్నట్లుగా సమాజంలో చదువులేనివాడు సమాజాన్ని ఈదడం కష్టతరం అని అన్నారు. అందుకోసం విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు.



మండల స్థాయి టాపర్లను సన్మానిస్తున్న శేషం పల్లి నరసింహులు

చదువు సమాజంలో ఎవరితో ఎలా నెగ్గాలో గొప్ప సంస్కారాన్ని నేర్పుతుందని అన్నారు.విద్యార్థులు ఎంత పెద్ద చదువులు చదివిన కానీ సంస్కారం లేకపోతే వృదా అన్నారు.మన తల్లి దండ్రులు మాలాంటి కష్టాలు బాధలు పడకూడదనే ఉద్దేశంతో మిమ్మల్ని చదివిస్తున్న సమయంలో విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండ,చెడు వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదువుకొని భోధన నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

మల్దకల్ మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు 20 ఏళ్లు కష్టపడి చదవినట్లైతే ,80 ఏళు సుఖంగా బ్రతకొచ్చని అని అన్నారు.ప్రస్తుత సమాజంలో చదువే ముఖ్యం,రెగ్యులర్ గా బడికి వస్తే చదువులో కష్టమనేది వుండదు.ప్రభుత్వం లక్షలు పోసి విద్యార్థులను చదువుకోడానికి అన్ని విధాల ఖర్చు పెడుతున్నది.వీటిని విద్యార్థులు విని యోగించుకోవాలి. అదేవిధంగా మానవతమూర్తులు శేషంపల్లి నర్సింహులు లాంటి వ్యక్తులు విద్యార్థులను ప్రోత్సహించాడినికి ఎందరో ఇలా ముందుకు వస్తారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకోవాలి. విద్యార్థులందరూ కూడా మహనీయులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.పెద్దలు శేషంపల్లి నర్సింహులు ఆశీస్సులు విద్యార్థులకు వుండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో జీఎచ్ఎం లు నరేష్,నరసింహ స్వామి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ ఓ విజయ లక్ష్మి, రిటైర్డు ఎంయిఓ స్వామి,పోస్ట్ ఆఫీస్ రిటైర్డు బాల్ రాజ్,క్రాంతి కుమార్, లక్ష్మి నారాయణ,జాకీర్ హుస్సేన్,షకీల్,ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి...

### పారిశుద్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్15 (నమస్తే ఉదయం):**
బక్రీదు పండుగను శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్,రాజేంద్రనగర్ అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ శ్రీనివాస్‌లతో కలిసి వివిధ శాఖల అధికారుల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాంచరణ్ ఆయిల్ మిల్, ఎర్రకుంట, అలీ నగర్, సులేమాన్ నగర్,శాస్త్రి పురం,హసన్ నగర్, ఇంద్రనగర్,చింతల్ మెట్, పహాడి ప్రాంతాలలో పారిశుధ్యనికే ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చెత్త,వేస్టేజ్ ను తొలగించాలని సిబ్బందికి సూచించారు.

అలాగే ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.తాత్కాలిక జంతు వధశాలలు ఏర్పాటు చేయాలని,ప్రత్యేక పారిశుద్ధ్యం అలాగే అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, వేస్ట్‌ను



బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సమీక్ష దేశంలో బీసీ రవికుమార్‌తో మాట్లాడు తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

దూరంగా జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని మున్సిపల్ అధికారులను సూచించారు.బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు.ఈ సమావేశంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది,వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విమానాలలో తిరుగుతూ చోరీలకు పాల్పడుతున్న రాజేష్ కపూర్‌ను అరెస్టు చేసిన శంషాబాద్ పోలీసులు

### - నిందితుడి వద్ద కిలో బంగారం స్వాధీనం

**శంషాబాద్, జూన్ 15(నమస్తే ఉదయం):**
విమానాలలో దర్జాగా తిరుగుతూ మహిళా ప్రయాణికులను టార్గెట్ చేసి బంగారు గొలుసులను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు అరెస్టు చేశారు . ఢిల్లీకి చెందిన పాత నేరస్తుడు రాజేష్ కపూర్ వద్ద కిలో బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. అతనికి సహకరిస్తున్న మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి నారాయణరెడ్డి మాట్లాడుతూ నిందితుడు రాజేష్ కపూర్ పై గతంలో కూడా పలు కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు . ఢిల్లీకి చెందిన రాజేష్ కపూర్ తో పాటు మరో నిందితుడు కలసి విమానాలలో ప్రయాణం చేస్తూ మహిళలకు వృద్ధులకు లగేజీ లగేజీ చేరవేయడంలో సహకరిస్తున్నట్లు నటిస్తుంటారు . వారికి అవసరం లేకున్నా వీరు జోక్యం చేసుకొని పరిచయం చేసుకొని సహకరిస్తున్నట్లు వ్యవహరిస్తూ ఉంటారు. ప్రయాణ సమయాల్లో అదును చూసి వారి బ్యాగుల లో ఉన్న విలువైన వస్తువులను బంగారు నగలను కొట్టేస్తుంటారు. ఇతనిపై గతంలో కూడా పలు కేసులు నమోదయ్యాయని నారాయణరెడ్డి వివరించారు. ఎయిర్ పోర్ట్‌లో అనుమానాస్పద స్థితిలో సంచరిస్తుండగా వల పన్నీ పట్టుకున్నారు. నిందితుడిని విచారించి



అతని వద్ద కిలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగలను విక్రయించి జల్సాలు చేయడం బెట్టింగులకు చేస్తుంటారని తెలిపారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు. ఇన్స్పెక్టర్ బాలరాజు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లలలో అవకతవకలు

### రాజకీయ నేతలను కూడా బాధ్యులను చేయాలి

### బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్,జూన్15(నమస్తే ఉదయం):**
విద్యుత్ కొనుగోళ్ల విచారణకు అధికారులనే కాకుండా రాజకీయ నాయకులను కూడా పిలవాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీ తన పరిధిని పెంచాలన్నారు. విద్యుత్ అంశంలో అవినీతి జరిగిందని ఆనాటి అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి , బీజేపీ నుంచి లక్ష్మణ్ మాట్లాడారని గుర్తు చేశారు. విద్యుత్ కొనుగోలు అంశంలో అవినీతి జరిగిందని పూర్తి ఆధారాలతోనే వారు అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని ఆయన వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం కూడా అధికారులనే పిలిచి విచారణ చేస్తున్నారని, కానీ రాజకీయ నాయకులు కూడా పిలిచి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులు తమ తప్పులను సమర్థించుకోకుండా ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు చేసిన రాజకీయ నాయకులను పిలిచి వారి దగ్గర ఆధారాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist,
Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.